

ఆయుష్మాన్ రిహాబిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు

పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందించాలి

● మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

వనస్థలిపురం, మార్చి 23(ఆంధ్రజ్యోతి): పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రైవేట్ ఆస్పత్రులు వైద్య సేవలు అందించాలని మం త్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. వనస్థలిపురం డివిజన్ ఎఫ్‌సీఐ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆయుష్మాన్ రిహాబిలిటేషన్ సెంటర్‌ను మంత్రి శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా హాజరై ఆదివారం ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యాధునిక వైద్య పరికరాలతో ఏర్పాటు చేసిన ఈ సెంటర్ అన్నివర్గాల ప్రజలకు వైద్యసేవలు అందుబాటులో ఉండేవిధంగా ఆస్పత్రి యాజమాన్యం తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ ఆస్పత్రులు పేద, మధ్యతరగతి, అణగారిన వర్గాల ప్రజలకు మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, ఆ స్పత్రి నిర్వాహకులు డాక్టర్ జీ.వీ.ఆర్.కే గౌడ్, డాక్టర్ రాజేందర్‌కుమార్, డాక్టర్ కృ ష్ణారెడ్డి, డాక్టర్ విజయ్, పలు పార్టీల నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.



నవయుగ కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం: ఎమ్మెల్యే సబిత

సరూర్‌నగర్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): నియోజకవర్గం అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని, అవసరమైతే ప్రభుత్వంతో కొట్లాడైనా సరే నిధులు తీసుకువస్తానని మహేశ్వరం ఎమ్మెల్యే పి.సబితారెడ్డి పేర్కొన్నారు. బడంగ్‌పేట్ కార్పొరేషన్ 1వ డివిజన్‌లోని నవయుగ కాలనీలో సీఎస్ఆర్(కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సబిలిటీ)లో భాగంగా కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్న సీసీ కెమెరాలను ఆదివారం ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష ఎమ్మెల్యేల నియోజకవర్గాలకు నిధులు ఇవ్వకుండా ఇబ్బందులు సృష్టించొద్దని హితవు పలికారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంతానికి కేటాయించిన ప్రత్యేక నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రద్దు చేసిందని, ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని సదరు నిధులను వెంటనే విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు. మాజీ కార్పొరేటర్ పెద్దబావి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ సూర్లగంటి అర్జున్, నాయకులు పెద్దబావి ఆనంద్‌రెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, జంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యుల అభ్యున్నతికి పాటుపడాలి



ఎమ్మెల్సీ దయానంద్ సమక్షంలో నూతన కమిటీతో ప్రమాణస్వీకారం చేయిస్తున్న శ్రీనివాస్‌గుప్తా

మన్సూరాబాద్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్యుల అభ్యున్నతికి వాసవీ అన్నపూర్ణ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గం పని చేయాలని ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్, టీపీసీసీ ప్రచార కమిటీ కోకన్వీనర్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తాలు సూచించారు. నాగోల్ డివిజన్ జైపురికాలనీలోని షిరిడీ సాయిబాబా ఆలయంలో నూతనంగా ఏర్పాటైన వాసవీ అన్నపూర్ణ ఆర్యవైశ్య సంఘంచే ఆదివారం వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రమాణస్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా జగిని అశోక్, ప్రధాన కార్యదర్శిగా అనిల్‌కుమార్, కోశాధికారిగా సాయిరమేష్ ఎన్నిక కాగా వారిని అభినందించి ఆర్యవైశ్యుల అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చింతల అరుణాసురేందర్‌యాదవ్, రంగ నర్సింహగుప్తా, నాయకులు మొగుళ్లపల్లి ఉపేందర్, అశోక్‌గుప్తా, వాసుగుప్తా పాల్గొన్నారు.

బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జగన్



జగన్‌యాదవ్‌కు నియామకపు ఉత్తర్వులను అందజేస్తున్న ఎంపీ ఆర్.కృష్ణయ్య

దిల్‌సుఖ్‌నగర్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గడ్డిఅన్నారం డివిజన్‌కు చెందిన గండి జగన్‌యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు నేషనల్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా జగన్‌యాదవ్ మాట్లాడుతూ బీసీలను రాష్ట్ర వ్యాప్తంగా ఏకం చేసి, వారి సమస్యలపై పోరాటం చేయడమే తన ధ్యేయమన్నారు. తనపై నమ్మకంతో ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన ఎంపీ ఆర్.కృష్ణయ్య, నీల వెంకటేష్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సమస్యల పరిష్కారానికి కృషి : కార్పొరేటర్



కర్మన్‌ఘాట్‌లో ఆయా కాలనీల ప్రతినిధులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ మధుసూదన్‌రెడ్డి

చంపాపేట, మార్చి 23(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ ఓల్డ్ విలేజ్, శుభోదయకాలనీలలో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయా కాలనీలకు చెందిన ప్రతినిధులు కార్పొరేటర్‌ను కలిసి పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ ఆయా కాలనీలలో త్వరలో మహిళాభవన్, బస్తీ దవాఖానా ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. రూ.1.10కోట్లతో సీసీ రహదారులు, యూజీడీ నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా కాలనీల ప్రతినిధులు కొయిలకొండ సునీల్, ఎరుకల విశ్వనాథ్‌గౌడ్, గ్యారాల శ్రీకాంత్, హనుమంత్‌రెడ్డి, భార్గవచారి, నరేందర్, శివ, బాబు, పరమేష్, నరేందర్‌గౌడ్, శ్రీధర్‌గౌడ్, వేణుగౌడ్, బసంత్ పాల్గొన్నారు.

ఉచిత కరాటే శిక్షణ



కరాటే విద్యార్థులను అభినందిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మీరెడ్డి

చాదర్‌ఘాట్ : మూసారాంబాగ్ డివిజన్‌లోని కృష్ణతులసినగర్ కమ్యూనిటీ హాల్ గ్రౌండ్‌లో ఆదివారం ఉచిత కరాటే శిక్షణ కార్యక్రమాన్ని కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మీరెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలబాలికలకు స్వీయ రక్షణలో భాగంగా కరాటేలో శిక్షణ నిస్తున్నట్లు వివరించారు. కామాక్షిపురం నుంచి ప్రత్యేకంగా విచ్చేసి కరాటే ప్రదర్శనలిచ్చిన విద్యార్థులను కార్పొరేటర్ అభినందించారు. కార్యక్రమంలో కరాటే మాస్టర్ నవీన్‌నాయక్, రాజుగౌడ్, కాలనీ సొసైటీ సభ్యులు విశ్వనాథం, ప్రవీణ్, నగేష్, ఉమేష్ పాల్గొన్నారు.

భక్తులకు అన్నీ సమస్యలే!

● హనుమాన్ దేవస్థానంలో ఇబ్బందులు



హనుమాన్ దేవస్థానంలో క్యూలైన్ సక్రమంగా లేకపోవడంతో గుంపులుగా వెళ్తున్న భక్తులు

చంపాపేట, మార్చి 23(ఆంధ్రజ్యోతి): చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్‌లోని హనుమాన్ దేవస్థానంలో క్యూలైన్ వ్యవస్థ లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. భక్తులు ధ్యానాంజనేయస్వామి దర్శనం కోసం ప్రత్యేక దర్శనం టికెట్లు కొనుగోలు చేసినా వారు ఎటువైపు నుంచి వెళ్లాలో సూచిక బోర్డులు లేక సతమతమవుతున్నారు. మంగళ, శనివారం ఆలయంలో భక్తుల రద్దీ విపరీతంగా ఉంటుంది. ప్రధాన ఆలయంలోకి వెళ్లేందుకు ఎటువైపు నుంచి లైన్ ప్రారంభించాలో తెలియక భక్తులు ఆందోళనకు గురవుతున్నారు. సరైన క్యూలైన్‌లు లేకపోవడంతో మూడు, నాలుగు వరుసల్లో భక్తులు లైన్ కడుతున్నారు. కొందరు భక్తులు మధ్యలోనే లైన్‌లో దూరి దర్శనం కోసం వెళ్తున్నారు. మరోవైపు శనివారం టికెట్ కౌంటర్‌లో సర్వర్ మొరాయిస్తోంది. దీంతో నేరుగా టికెట్లు ఇచ్చేందుకు సిబ్బంది అంతంత మాత్రమే ఉన్నారు. ప్రధాన ఆలయంతో పాటు ఇతర ఉప ఆలయాలకు వెళ్లేందుకు, టికెట్ కౌంటర్, పూజా సామగ్రి విక్రయ కేంద్రం వద్దకు వెళ్లేందుకు చదువుకున్న భక్తులే ఇబ్బందులు పడుతున్నారు. ఇక చదువు రాని భక్తుల పరిస్థితి ఏమిటో దేవాదాయశాఖ అధికారులు అర్థం చేసుకోవాలని హనుమాన్ భక్తులు కోరుతున్నారు. ఆలయంలో సిబ్బంది లేక సన్నాయిమేళం కొట్టే సిబ్బంది ప్రధాన ఆలయంలో విధులు నిర్వహిస్తున్నారు. కార్యాలయంలో పనిచేసే సిబ్బంది వంటశాలపనులు చేస్తున్నారు. గుడికి ఆదాయం దండిగా వస్తున్నా భక్తులకు సేవలు అందించేందుకు సిబ్బంది అంతంత మాత్రం ఉన్నారు. 'హే హనుమాన్ మీరైనా కనికరించి' ఈ సమస్యలు తీర్చాలని భక్తులు వేడుకుంటున్నారు.

అందరికీ దైవచింతన అవసరం

● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



కర్మన్‌ఘాట్ ఓల్డ్ విలేజ్‌లోని భవానీ సమేత నాగలింగేశ్వరస్వామి ముఖద్వారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చంపాపేట, మార్చి 23(ఆంధ్రజ్యోతి): అందరికీ దైవచింతన ఎంతో అవసరం అని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ ఓల్డ్ విలేజ్‌లోని భవానీ సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించిన 26వ వార్షికోత్సవాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. దాతల సహకారంతో సుమారు రూ.10లక్షలతో నిర్మించిన ఆలయ ముఖద్వారాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొరిపల్లి లక్ష్మయ్య, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు కొయిలకొండ సుధాకర్, పెంటరాజ్, పురుషోత్తం, వసంత్, నవీన్, విజయ్, ప్రవీణ్, మహేష్, బాలు, కుమార్, కిషోర్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

సోదరభావంతో పండగలు నిర్వహించుకోవాలి

వనస్థలిపురం : ప్రతి ఒక్కరూ సోదరభావంతో పండగలు నిర్వహించుకోవాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ సీనియర్ నాయకుడు ముదబీర్‌ఖాన్ ఆధ్వర్యంలో శనివారం రాత్రి వనస్థలిపురంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువుటద్దమని, ప్రతి ఒక్కరూ తమ పండగలను సోదరభావంతో నిర్వహించుకోవడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు మొద్దు లచ్చిరెడ్డి, కొప్పుల నర్సింహారెడ్డి, దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి, జిట్టా రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మీప్రసన్న, అక్తర్, సల్మాన్‌ఖాన్, ఫైయాజ్, జియాల్, హల్తాఫ్ పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో..

మన్సూరాబాద్ : మన్సూరాబాద్ డివిజన్ విజయశ్రీకాలనీలోని పద్మావతి గోదా సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన కార్యక్రమాలకు ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ చీర్క నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ వేడుకలో మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు రఘువీర్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న ప్రధాన కార్యదర్శి ఉపేందర్‌రెడ్డి తదితరులు

బీజేపీ జిల్లా అధ్యక్షుడికి సన్మానం

ఎల్బీనగర్ : బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డిని ఆదివారం జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్టా ఉపేందర్‌రెడ్డి సన్మానించారు. అధ్యక్షుడిగా నియమితులైన సందర్భంగా అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ ఆర్కేపురం డివిజన్ అధ్యక్షుడు రాములు యాదవ్, సంతోష్, కొర్లపల్లి స్వామి, రమేష్, కృష్ణ, సత్యనారాయణరెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అపార్టుమెంట్ వాసులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడంటూ వ్యక్తిపై ఫిర్యాదు

కొత్తపేట, మార్చి 23(ఆంధ్రజ్యోతి): హరిపురి కాలనీ రోడ్ నెం.1లో ఉన్న వాసవి రాజమణి మెడోస్ అపార్టుమెంట్ వాసులను ఇబ్బందులకు గురి చేస్తున్నాడంటూ వ్యక్తిపై ఆదివారం బాధితులు ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్యకు, ఎస్‌హెచ్ఓ వినోద్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. వాసవి రాజమణి మెడోస్ అపార్టుమెంట్ ఎదురుగా ఉన్న స్థలంలో అలుగొండ విజయకుమార్ అనే వ్యక్తి పశువుల కొట్టం ఏర్పాటు చేసుకున్నాడు. తరచూ ఆయన దూడలను, బర్రెలను అపార్టుమెంటు ఎదురుగా రోడ్డుపైన వదిలేయడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయని వాటిని తొలగించాలని పలుమార్లు కోరినా అపార్టుమెంట్ వాసులను దూషిస్తూ, అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మహిళలను దూషించడని, ఇతర ప్రాంతాల నుండి అతడి స్నేహితులు వాహనాల్లో అక్కడకు వచ్చి ఇబ్బందికరంగా ప్రవర్తిస్తున్నారని వారు పేర్కొన్నారు. అతడికి సమస్యను వివరించే ప్రయత్నం చేసినా వారిపై దాడి చేస్తున్నాడని తెలిపారు. ఇటీవలే వారు పశువులను తొలగించాలని సంబంధిత జీహెచ్ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

మాసబ్ చెరువును కాపాడండి



మాసబ్ చెరువులో ఆక్రమణలను తొలగించాలని ఎమ్మెల్యే రంగారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

హయత్‌నగర్ : తుర్కయంజాల్‌లోని మాసబ్ చెరువు ఆక్రమణలపై అసెంబ్లీలో చర్చించిన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని ఆదివారం తుర్కయంజాల్ చెరువు పరిరక్షణ కమిటీ నాయకులు కలిశారు. చెరువు ఆక్రమణ నుంచి తొలగించాలని ఎమ్మెల్యే కోరడంతో హైడ్రా, ఇరిగేషన్, రెవెన్యూ, తుర్కయంజాల్ మున్సిపల్ అధికారులు స్పందించి గతంలో రోడ్డు కోసం చెరువులో పోసిన మట్టిని తొలగించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. మాసబ్ చెరువు పక్కనే ఉన్న సర్వేనంబర్ 205లోని ఆక్రమణలను కూడా తొలగింపచేయాలని చెరువు పరిరక్షణ కమిటీ నాయకులు ఎమ్మెల్యేను కోరారు. చెరువు చుట్టూ ఉన్న ఆక్రమణలను తొలగించాలని, అదేవిధంగా వినాయక నిమజ్జనం సమయంలోని వ్యర్థాలను తొలగించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ చెరువులను ఆక్రమిస్తే ప్రభుత్వం చూస్తు ఊరుకోదని అన్నారు. చెరువుల రక్షణ కోసమే హైడ్రా ఏర్పడిందన్నారు. మాసబ్ చెరువు పూర్తి సామర్థ్యాన్ని కాపాడుతామని తెలిపారు. కార్యక్రమంలో చెరువు పరిరక్షణ కమిటీ నాయకులు బచ్చిగళ్ల రమేష్, కొంతం యాదిరెడ్డి, గుత్త మహేందర్‌రెడ్డి, బొక్క వంశీధర్‌రెడ్డి, భాస్కర్, సునీల్, ఆశీర్వాదం పాల్గొన్నారు.

ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

చాదర్‌ఘాట్ : ఆర్టీసీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల యూనియన్‌లో పని చేస్తున్న ఉద్యోగులు ఎస్సీ, ఎస్టీ కుల సంఘాల్లో ముఖ్యమైన పదవుల్లో కొనసాగరాదని ఆదివారం జరిగిన యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానించారు. ఆర్టీసీ సీబీఎస్‌లో జరిగిన ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథులుగా వ్యవస్థాపకులు థామస్‌రావు, పి.సుభాష్, చైర్మన్ రాజయ్య విచ్చేశారు. యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ సంఘం నివేదికను సమర్పించారు. సంఘం ద్వారా చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యుడు హుస్సేన్‌నాయక్ యూనియన్‌కు చేసిన కృషికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ వ్యవస్థాపకులు థామస్‌రావును ముఖ్య సలహాదారుడిగా, పి.సుభాష్ సలహాదారుడిగా నియమించారు. ఏప్రిల్ 14న అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సమావేశంలో ప్రధానంగా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లచ్చిరాంనాయక్, డిప్యూటీ జనరల్ సెక్రెటరీలు శేఖరయ్య, కరికె సత్యనారాయణ, కె.అంబరీష్, మహిళా కార్యదర్శి కె.చంద్రకళ, జోనల్ ప్రెసిడెంట్ ఆనంద్, జనరల్ సెక్రెటరీ నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ స్ఫూర్తితో యువత అవినీతిపై పోరాడాలి

వనస్థలిపురం, మార్చి 23(ఆంధ్రజ్యోతి): దేశంలో జరగుతున్న అక్రమాలు, అరాచకాలు, అన్యాయాలు, మహిళలపై అత్యాచారాలపై యువత భగత్‌సింగ్ స్ఫూర్తితో పోరాడాలని ప్రముఖ యాంకర్ ఉదయభాను పిలుపునిచ్చారు. వనస్థలిపురం డివిజన్ వాసవి నిలయంలో ఆదివారం మా భూమి సాహితీ సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో అమరవీరుల సంస్మరణ సభ, ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సినీ నటుడు మాదాల రవి, జడ్జి మురళీమోహన్, సీఐడీ ఏసీపీ మాధవిలతతో కలిసి ఉదయభాను మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, చంద్రశేఖర్ ఆజాద్‌ల వీరత్వం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు. భగత్‌సింగ్ వ్యక్తి కాదనీ.. ఒక శక్తి అన్నారు. నేటి యువత వీరిని ఆదర్శంగా తీసుకుని తమ హక్కుల సాధనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వనస్థలిపురం ఇన్‌స్పెక్టర్ సీహెచ్.శ్రీనివాస్, మా భూమి సంస్థ ప్రతినిధులు నర్సింహ ప్రసాద్, ఉదయ్‌శంకర్, నాగిరెడ్డి, కేశవరావు, పద్మలత, మూర్తి, శరణ్య పాల్గొన్నారు.

అబ్దుల్లాపూర్‌మెట్ : విప్లవ వీరుడు షాహిద్ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం అబ్దుల్లాపూర్‌మెట్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్ చిత్ర పటానికి సీపీఎం మండల కార్యదర్శి ఏర్పుల నర్సింహ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు గుండె శివకుమార్, ముత్యాలు, జంగయ్య, కృష్ణ, సురేష్, శివలింగం పాల్గొన్నారు.

సైదాబాద్ : భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని సీపీఎం మలక్‌పేట, యాఖత్‌పురా జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం కుర్మగూడ డివిజన్ చంద్రయ్య హట్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బాలూనాయక్, లింగయ్య, యాదయ్య, నాగరాజు, వెంకటేష్, సత్యనారాయణ పాల్గొన్నారు.



చంద్రయ్య హట్స్‌లో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



బైరామల్‌గూడ సాగర్‌రింగ్‌రోడ్ చౌరస్తాలో నిర్వహించిన భగత్‌సింగ్ వర్ధంతిలో పాల్గొన్న డీవైఎఫ్ఐ నాయకులు



అమరవీరుల సంస్మరణ సభలో పాల్గొన్న యాంకర్ ఉదయభాను, సినీనటుడు మాదాల రవి, జడ్జి మురళీమోహన్ తదితరులు

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో..

చంపాపేట : చంపాపేట డివిజన్ బైరామల్‌గూడ సాగర్‌రింగ్‌రోడ్ చౌరస్తాలో ఆదివారం డీవైఎఫ్ఐ ఎల్బీనగర్ సర్కిల్ కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల వర్ధంతిని నిర్వహించారు. డీవైఎఫ్ఐ నేత పొట్టిపాక నితిన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీవైఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేష్ హాజరై మాట్లాడుతూ విప్లవ యోధుడు షాహిద్ భగత్‌సింగ్ వర్ధంతిని జరుపుకుంటున్నట్లు, ఆయన ఆశయాలకు అనుగుణంగా ముందుకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. సాగర్‌రింగ్ రోడ్ నుంచి ఎల్బీనగర్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డీవైఎఫ్ఐ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా గడ్డం రవీందర్, అధ్యక్షుడిగా పొట్టిపాక నితిన్, ఉపాధ్యక్షులుగా కొత్తపల్లి ముత్యాలు, అరవింద, సహాయ కార్యదర్శిగా జి.జోషి పవన్, తిరుపతిరావు, కోశాధికారిగా మిస్టర్ జయ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య, కేవీపీఎస్ సర్కిల్ కార్యదర్శి దుర్గారావు, ప్రభాకర్, సీఐటీయూ సర్కిల్ అధ్యక్షుడు రామస్వామి పాల్గొన్నారు.

రేషన్ కిట్ల పంపిణీ



రేషన్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బలాల

చాదర్‌ఘాట్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఆజంపుర డివిజన్‌లోని రషీద్ ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన కార్యక్రమంలో నిరుపేద కుటుంబాలకు మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల రేషన్ కిట్లను పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబీకులు కూడా రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలను ఆటంకం లేకుండా జరుపుకోవడానికి రేషన్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షేక్ మోహీయుద్దీన్ అబ్రార్, సయ్యద్ అలీంతోపాటు పలువురు పాల్గొన్నారు.

ఉపవాస దీక్షలతో ఆరోగ్యం పదిలం : పారిజాతారెడ్డి



ఇఫ్తార్ విందులో బాలుడికి పండు తినిపిస్తున్న మాజీ మేయర్ పారిజాతారెడ్డి

సరూర్‌నగర్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): రంజాన్, మహాశివరాత్రి వంటి పండుగల సందర్భంగా ప్రజలు ఉపవాసాలు ఉండడం వల్ల వారి ఆరోగ్యం పదిలంగా ఉంటుందని బడంగ్‌పేట్ మాజీ మేయర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చిగిరింత పారిజాతానర్సింహారెడ్డి అన్నారు. రంజాన్‌ను పురస్కరించుకుని శనివారం రాత్రి బాలాపూర్ 15వ డివిజన్ పరిధిలోని ఆర్చిడ్ కాలనీలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలకు పండ్లు తినిపించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగిరింత నర్సింహారెడ్డి, బాలాపూర్ ఎస్ఐలు శ్రీనివాసులు, జానీ పాషా, చిగిరింత దయారెడ్డి, సయ్యద్ అఫ్జల్ అహ్మద్, రాముగౌడ్, కాలనీ ప్రతినిధులు సయ్యద్ షకీబ్, మహ్మద్ ఖలీం, మోయిజ్, నయీమ్ పాల్గొన్నారు.

విలువిద్యా పోటీల్లో హాస్యకు బంగారు పతకం



బంగారు పతకంతో హాస్య

హయత్‌నగర్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో లెనిన్ వోల్గా మెమోరియల్ జాతీయ ఆర్చరీ(విలువిద్యా) ఛాంపియన్‌షిప్ పోటీల్లో అండర్ -13 బాలికల విభాగంలో తెలంగాణ నుంచి హయత్‌నగర్‌కు చెందిన 12 సంవత్సరాల మామిడిపల్లి హాస్య బంగారు పతకాన్ని సాధించింది. దేశ వ్యాప్తంగా 89మంది బాలికలు పోటీపడగా హాస్య బంగారు పతకాన్ని సాధించగా, ఆంధ్రప్రదేశ్ రజితం, మహారాష్ట్ర కాంస్య పతకాలను సాధించింది. రమాదేవి పబ్లిక్ స్కూల్‌లో 7వ తరగతి చదువుతున్న హాస్య గురంగూడలోని ఈగిల్స్ ఆర్చరీ అకాడమీ కోచ్ నూతన్ వద్ద శిక్షణ పొందుతుంది. పోటీల్లో 360 పాయింట్లకు గాను 349 పాయింట్లు సాధించి హాస్య బంగారు పతకాన్ని సాధించింది.

ఉచిత వైద్య శిబిరం



శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

మన్సూరాబాద్ : మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో వైద్యాలయ స్పెషాలిటీ క్లినిక్స్ ఆధ్వర్యంలో 'వెల్‌నెస్ క్యాంపు'లో భాగంగా ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో భాగంగా బీపీ, షుగర్, ఊబకాయం, ఆస్టియోపోరోసిస్, ఆర్థరైటీస్, గైనకాలజీ, పీడియాట్రిక్ సమస్యలపై ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆయా విభాగాలకు చెందిన వైద్య నిపుణులు గౌతమ్ గోరిత్యాల, బిందు పావని, సురేష్‌రెడ్డి, కౌండిన్యలతో నేతృత్వంలో నిర్వహించిన ఈ శిబిరంలో పరిసర ప్రాంతాల ప్రజలు పెద్దఎత్తున విచ్చేసి వైద్య పరీక్షలు చేయించుకోగా అవసరమైన వారికి పలు వైద్య సలహాలు, మందులను అందజేశారు.

పార్టీకి నర్సింహారెడ్డి సేవలు అభినందనీయం: అందెల



నర్సింహారెడ్డిని సన్మానిస్తున్న శ్రీరాములుయాదవ్

సరూర్‌నగర్, మార్చి 23(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడి గా తొమ్మిదేళ్ల పాటు పదవీ బాధ్యతలు నిర్వర్తించిన బొక్క నర్సింహారెడ్డి సేవలు అభినందనీయం అని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మహేశ్వరం నియోజకవర్గ ఇన్‌చార్జి అందెల శ్రీరాములుయాదవ్ పేర్కొన్నారు. నర్సింహారెడ్డి స్థానంలో ఇటీవల రాజ్‌భూపాల్‌గౌడ్‌ను నియమించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పదవి నుంచి తప్పుకున్న బొక్క నర్సింహారెడ్డిని ఆయన ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీరాములుయాదవ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాలో పార్టీని ముందుకు తీసుకెళ్లడానికి నర్సింహారెడ్డి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లేశ్‌యాదవ్, రామకృష్ణారెడ్డి, వెంకట్‌రెడ్డి, వెంకటేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

బీసీ బిల్లు చరిత్రాత్మకం



సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న శ్రీనివాస్

సైదాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42శాతానికి పెంచుతూ అసెంబ్లీలో బిల్లు పెట్టడం చరిత్రాత్మకమని మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కోట్ల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ఆధ్వర్యంలో ఐఎస్‌సదన్ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో బీసీల ప్రాధాన్యాన్ని పెంచే విధంగా సీఎం చర్యలు చేపడుతుండడం సంతోషకరమని అన్నారు. నాయకులు రవి రాజు, లడ్డుపటేల్, గన్నీబాయి, మల్లికార్జున్, అఫ్రోజ్ పాల్గొన్నారు.